



చుట్టూ చీకటి... చిక్కని స్తబ్దత...!

మధ్యగా చీల్చుకుపోతున్నదో వెలుతురు పుంజం!

జనతా ఎక్స్‌ప్రెస్‌లో. జోగుతున్న ఓ ఫస్ట్‌క్లాస్ కంపార్టుమెంటులో.. భౌతిక జీవ రసాయన శాస్త్రాల్లో టెక్సాస్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్స్ పొందిన ప్రొఫెసరు కిరణ్ ముప్ఫయ్యేళ్లకు కొద్దిగా పైబడినవాడు నిస్తేజంగా... నిర్వికారంగా చూస్తోన్న అతని కళ్లు వుండీలేనట్టే. అతను చూస్తోంది చీకటిని



కరుణ శ్రీమంతుని కూతురు. సహజ సిద్ధమైన గర్వం అహంకారం ఆమెకు తెలియవు. అందుక్కారణము ఆమె తన శ్రీమంతుడైన తండ్రి యింట పెరగకపోవడమే. కరుణ. తన ప్రగతికి సోపానమైన కరుణ...!

ఎక్స్‌ప్రెస్ చైతన్యానికి ప్రతీకలా జడత్వానికి బద్ధశత్రువులా దూసుకుపోతోంది.

స్తబ్దమైన కిరణ్ మెదడులో పెను ప్రభంజనం..! ఎన్ని కలలని...! ఎన్ని ఆశలనీ..! ఏమయినవన్నీ ?

భవిష్యత్తు గతంలమధ్య వారధి ఎంత భయానకమైనది..!

భగవాన్ ఎంత నిర్దయుడవి... కేవలం రసాయనిక సంఘటితమైన ఈ దేహంలో యిమిడ్చిన మనస్సనే శూన్యానికి ఎంత బలమిచ్చావ్. ఈ బలం ముందు కేవలం భౌతిక శక్తి ఏపాటిది...!

ఓ మనోశూన్యమా... నీవే దేవుడివా? దేవుడివయితే నిన్ను దేహీ అనడంలో మాకేం ఒరుగుతుందయ్యా..!!

* * *

శ్రీ వెంకటరమణ ధనికుల్లో ధనికుడు ఇన్‌కంటాక్సు లక్షల్లో చెల్లించే వ్యక్తి. ధనాన్నీ, పరువునీ కాపాడుకోవడానికి ప్రాణాలు సైతం

ఒడ్డేయగల శ్రీ వెంకటరమణ లీలావిలాసాలకై వేసవి విడిదిలాంటిది ఉత్తరాంధ్రలోని తనకున్న కొబ్బరితోటలమధ్య ఒదిగివుంది.

అక్కడి బోట్‌హౌస్ వినోదాల ఫలితం తోటమాలి కుమార్తె తల్లి కావడం... ఈ లోకాన్ని విడిచిపెట్టడం... నాటకీయంగా జరిగిన దంతా కేవలం సూత్రధారిగా చూస్తూ మిగిలిపోయిన తోటమాలి రంగయ్య తోట యజమానిగా చేయబడటం జరిగిపోయిన గతం ..!

విశాలమైన కొబ్బరితోటలు, సెలయేటి తిన్నెలు అల్లంత దూరాన నాగావళి దరహాసాలు!

ప్రకృతిలో పుట్టి పెరిగిన కరుణకు పట్నవాసపు తళుకు బెళుకులు అంతగా తెలియవు. తెలిసిందల్లా సెలయేటి గలగల. .నిండుచంద్రుడి మిలమిల!

పదేను సంవత్సరాల కరుణ యవ్వనపు జిగిబిగి మాసేందుకు ఎవరి కళ్లయినా అదృష్టం చేసుకుని వుండాలి.

పట్నంలోని కాలేజీలో చేరినా తాతయ్యా అన్నప్పుడా తాత— పొత్తిళ్ల బిడ్డగా చూసుకున్న రంగయ్య— తన ఎదుట వున్నది ఆ బిడ్డేనా అన్న సంభ్రమంతో చూసి నిట్టూర్చాడు. నిజమే కాలం తనదికాదు.

కరుణ కాలేజీలో చేరింది.

అక్కడ .. ఆ వాతావరణం కొత్తగా అదోలా అనిపించ సాగింది.

నిజమే. అవధులు లేని ఆ లోకమెక్కడ .. నాలుగ్గోడల కాలేజీ ఎక్కడ . కానీ .. నల్ల మబ్బుల్లో మెరుపుతీగెలా.. నడివేసవిలో హిమ శకలంలా అతను...!!

అవును. అతనంటే...ఏమో. !

అతనేం మాట్లాడినా అమృత ప్రాయం! ఏంచెప్పినా మురళీరవం! చివరికి— అతని కదలిక ..అతని చూపు...ఆ స్పర్శ.. కనీసం ఆ తలపు చాలు తన స్త్రీత్వపు అంతరాంతరాల్ని పులకింప చేసేందుకు.

లెక్చరర్ కిరణ్ అంటే తన కెందుకంత ఇష్టం...!?— ఆ ప్రశ్నకు జవాబుకోసం ఎన్ని వెన్నెల రాత్రుల్ని ఖర్చు చేసిందో.. ఉహుం. చివరికి తెలిసిందొకటే— కిరణ్ తన ప్రాణం! తన ప్రాణం పేరు కిరణ్!!

కుసుమించిన ఆ యవ్వనం ఓ నందనవనం —అందులో తామిద్దరూ.

ఒంటరి! ఆ ఒంటరిలో ఒకరి కొకరు!

అంతలో అనుకోని గ్రీష్మంలో ఆ సంఘటన...

కాలేజీ గోడల మీద నిల్చిన తమ 'ప్రేమ'— ఫలితం... ప్రయివేట్ కాలేజీ నుండి విద్యార్థిగా తను, అధ్యాపకుడిగా కిరణ్ తప్పుకోవడం జరిగింది!

కరుణా...!?

ఒడిలో. . లేతకొబ్బరి మీగడ తినిపించిన తాత చేతిలోని కొబ్బరి ముట్టకు మౌనంగా జవాబు చెప్పింది కరుణ.

అందమైన ఆ కళ్లలో... మెరుస్తోన్న హరివిల్లు! ఆ మోములో కనిపించిన నిశ్చయం రంగయ్యను ఓ క్షణం చకితం చేసాయి. ముదిమిని పడ్డ రంగయ్యను తన ఎదుటనున్నది తన చిన్నారి కరుణకాదని మరో సారనుకున్నాడు.

'పాపా నీ యిష్టం... కానీ —'

కరుణ అతన్ని చెప్పనీయలేదు.

కిరణ్... కిరణ్... కరుణ గొంతు కోటి వీణలై మ్రోగింది.

ఏడీ... ఎక్కడ నా కిరణ్...!

ఓ నెల ప్రపంచమంతా శూన్యమనిపించాక కిరణ్ నుంచి వచ్చింది లేఖ!

రీసెర్చి స్కాలరుగా యూనివర్శిటీలో చేరినట్టు. అతని లక్ష్యం ఒక్కటే. అందుకోసం అహరహమూ శ్రమించాలి. కానీ ఆ సంవత్సరంలో అతను తెలుసుకున్నదొక్కటే—శ్రమకన్నా డబ్బుకే విలువున్నదన్న పాయింటు!

తన పరిశోధనా వ్యాసాలవల్ల తన ప్రతిభా పటిమ అంచనా వేయబడినాక —టెక్సాస్ యూనివర్సిటీచే ఆహ్వానించబడ్డాడు. ఇంకోక్షణం ఇక్కడు ఉండకూడదు. ఇంకో క్షణం వృధా కారాదు. ఒకరి వున్నతిని చూసి సహించలేని.. ఒకరి విజ్ఞాన శేముషిని ఓర్వలేని కనీసం గుర్తించలేని ఈ సంఘం తన కొద్దు చివరికి తమ 'ప్రేమ'ను పరిహసించగలిగే ఈ సొసైటీ తన కక్కర్లేదు!

కరుణకు గాలి స్తంభించినట్టయింది!

నిజమేనా...

నిజమే తప్పదుకూడ.

ఆ క్షణం తన ఎదుట వున్నది తను పరవశించే ప్రేమమూర్తి కాదు విజ్ఞానం మూర్తీభవించిన ఓ రూపం!

కరుణ ఏడ్వసాగింది కన్నీరు రాకుండా! నవ్వింది మోహంలో వెలుగు లేకుండా.

తప్పదు రెండేళ్ల దూరం!

పదెకరాల కొబ్బరితోట కిరణ్ విజ్ఞాన యాత్రకు సాయం చేసింది.

భౌతిక జీవరసాయన శాస్త్రాల్లో అతి కీలకమైన పరిశోధనలు చేసాడు కిరణ్! మనిషి సమస్త జీవ వ్యాపారాలకూ, భావావేశాలకూ కీలక కేంద్రమైనట్టిది మెదడు. అది పరిపక్వమైనదై సజావుగా సాగితేనే మనిషి మనుగడ. ప్రపంచంలో కోట్లాది మంది మెదడు కొంచెం గానో పూర్తిగానో లోపభూయిష్టమై బ్రతుకులు దుర్భరం చేయబడిన వారున్నారు. కొన్ని లక్షల విషయాల్ని ఆకళింపూ... నిక్షిప్తం చేసుకోగలిగే ఆధునిక కంప్యూటర్ కూడ మానవ మేధ ముందు దిగదుడుపే. అందుకే ఆ మేధానిర్మితిలో ఏ లోపాన్నయినా సవరించేందుకు అతి సంక్లిష్టమైన జీవధాతు నిర్మాణాన్ని కృత్రిమంగా సాగించి... వీలయితే ఆ నిర్మాణ ప్రక్రియనీ, సంఘటననీ, సమన్వయాన్నీ మరింత విస్తృతమైన కంప్యూటర్‌తో సాధించగలిగితే. లేదా ఆ కంప్యూటర్ ఆవశ్యకతనే లేకుండా చేయగలిగితే.!

అహరహమూ సాగించిన పరిశోధనల్లో రెండేళ్ళు రెండు క్షణాల్లో గడిపేసుకున్న కిరణ్ పూర్తిగా అలసిపోయాడు.

ఏ మేధా వైకల్యాల్ని తొలగింప జేయగలిగే పరిశోధనలకు పూనుకున్నాడో ఆ మేధ విపరీతమైన గ్లానికి తనయినాక రిలాక్సయి చూసుకున్నాడు

ఆ సరికి తన ప్రతిభకు గుర్తింపుగా డాక్టరేట్ ఇవ్వబడినయి స్టేట్సులోని కాలిఫోర్నియా, న్యూయార్కు విశ్వవిద్యాలయాలే కాదు మరో విదేశంలోని ఆక్స్‌ఫర్డు కూడ ఆచార్య పదవుల గౌరవం ప్రకటించేయి!

విచిత్రం కళలకు కాణాచి 'రత్నగర్భ' నుండి మాత్రం ఆ ఆహ్వానంలేదు. కానీ మరో విచిత్రం తను అక్కడివాడు! కరుణ తనది ..!

రెండువేల మైళ్లదూరం నుండి ఉత్తరాల్లో కనిపిస్తూ ధైర్యాన్నీ ప్రోత్సాహాన్నీ యిచ్చిన కరుణ ఇక ముందు ఒంటరిది కాదు! అనంత జలరాశినీ ... ఆకాశాన్నీ అధిగమించి వచ్చిన ఆ రోజు

వసంతం చిగురేసింది మళ్లీ!

సెలయేళ్లు స్వాగతమిచ్చాయి!!

కౌగిట్లో ఒదిగిపోయింది కరుణ.

కరుణా ఇక్కడి వ్యవస్థ విధానం నేను అడ్డన్ను కాలేనిది ఇక్కడి సమాజం గానీ, చివరికి ప్రభుత్వంగానీ నా ఔన్నత్యాన్ని గుర్తించలేనిది. అందుకే మనం వెళ్ళిపోవాలి! శాశ్వతంగా ! నేనొచ్చిందందుకే.

నీ అందమైన కళ్లు నయాగరాని చూసి చెమర్చాలి

లిబర్టీ స్టేట్యూను చూసి విప్పారాలి ..

హాలీవుడ్ డిస్నీలాండ్ మన స్వప్నాల్ని నిజం చేయాలి మిన్నంటే అంతస్తులు .. ఆ వైభవం ఓహ్.! అందుకే —కరుణ ఆ వాక్ప్రవాహంలో కొట్టుకుపోలేదు స్థిమితంగా చూసింది. తలదించుకుంది!

ఆ స్థిమితంలోని 'నిజం' నిజంకాదని కరుణ కొన్ని నెలల్లోనే తెలుసుకుంది. ఆ నెలల్లోనే తన బాధ్యత తీరిన తాతయ్య నిష్క్రమించాక కరుణ స్వేచ్ఛగా నిట్టూర్చింది!

మిగిలిన ఆ పదెకరాల తోట కరుణా కిరణ్‌ల దాంపత్య జీవితంలోని మధురిమల్ని చవి చూపాక —

ఆ క్షణం గుండెల నిండుగా రోదించింది. తప్పదు ఎంతయినా మాతృభూమి!

కరుణ విషయంలో తప్ప మరో సెంటిమెంటు లేని కిరణ్ నెమ్మదిగా అనునయించాడు.



నూతన యవ్వనం పొందండి ! సంతానవంతులు కండి. చర్మవ్యాధుల నుండి విముక్తులు కండి. హస్త ప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శ్రీఘ్ర స్కలనము, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స! పోస్టుద్వారా చికిత్స కలదు.

"క్యాంపులు" :– ప్రతి ఆదివారం 'భీమవరం' షణ్ముఖ లాడ్జిలో ఉదయం 8 గం. నుండి సాయంత్రం 6–30 గం. వరకు. ప్రతినెల 1 మరియు 16 తేదీలలో 'రాజమండ్రి' హోటల్ అప్సరలో మధ్యాహ్నం 12 గం నుండి రాత్రి 9 గం. వరకు.

**డా॥ డి. మార్కండేయులు, ఆయుర్వేద భిషక్,**


సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్, పార్కురోడ్, *గుడివాడ*-521301 ★ ఫోన్స్ : 522 & 540.



**నిరోధ్‌తో...**
**మలి బిడ్డ పుట్టేముందు,**
**తొలి బిడ్డ అవశ్యకతలను**
**నిశ్చింతగా తీర్చుకోండి**



మీ బిడ్డకు తగినంత అనురాగం, శ్రద్ధ, పరిరక్షణతో వృద్ధిలోనికి తీసుకు రావలసింది మీ ప్రథమ కర్తవ్యం దీనికి తగినంత ఆర్థిక స్తోమత అవశ్యం తొలి బిడ్డ అవశ్యకతలను తీర్చేలోపల మలి బిడ్డను కనటం అంత శ్రేయస్కరం కాదు ఈ ప్రత్యామ్నాయాన్ని నిరోధ్ మీకు సమకూర్చగలదు.




**నిరోధ్ వాడండి**
సుఖప్రదమైన, నిశ్చింతయైన
వైవాహిక జీవితానికి

డిస్ట్రిబ్యూటర్లు బ్రూక్ బాండ్ లిప్టన్ హిందూస్థాన్ లీవర్ ఐ టి సి, టాటా ఆయిల్ మిల్స్
యూనియన్ కార్బైడ్ ఐడిపిఎల్ స్మిత్ స్టానీ స్ట్రీట్
ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్
పెట్రోలియం మరియు అరసన్ మ్యాచ్ ఇండస్ట్రీస్

davp 83/222


# ఆశాకిరణం

ఆ రోజే – ట్రెయిన్‌లో బొంబాయి ప్రయాణం !

అక్కడినుండి పసిఫిక్ ఆవల అమెరికా !!

* * *

కరుణా .

పిచ్చిగా అరిచిన కిరణ్‌ను ఉలిక్కిపడి చూసింది కరుణ... !

ముగ్ధమోహనంగా తెల్లగా మెరిసిపోయే కరుణ... !

ఆ ప్రశాంతతలో డిస్టర్బ్ అయిన కరుణ అడుగుతోంది. . ఏమండీ ఏమయిందండీ... !

నతింగ్... నతింగ్ కరుణా ప్లీజ్ పడుకో.

కరుణ నవ్వింది.

ఆ నవ్వులో అర్థం కిరణ్‌కు తెలుసు !

చివరిసారిగా చెప్పివస్తానని తన చిన్ననాటి గురువు, ఆత్మీయులయిన వారింటికి వెళ్లివుండక పోతే...ఆ సాయంత్రం కుంభవృష్టి లేకుంటే... తనకోసం... చీకటిని ఎదిరిస్తూ తనకోసం రాకపోయివుంటే.. తమ కుటీరం ఫెన్సింగ్ వెదురుబొంగులు జారిపడిన కరుణ కళ్లను బలితీసుకోకుండా వుంటే .. వుంటే. .

అనంత గగనంలో... వెండిమబ్బుల్లో తమ స్వప్న సామ్రాజ్యంలో విహరిస్తూవుండేది.. వుండేది ! !

ప్రభుత్వాసుపత్రులు ... పేరు పొందిన ప్రయివేట్ క్లినిక్‌లూ చేతగానివైనాయి. తమ అశక్తతని నవ్వుతూ ఒప్పుకొన్నాయి !

కానీ

అక్కడ – తప్పకుండా నయమవుతుందట... ! తమ జీవితాలకు వెలుగునిస్తుందట !!

ఒక్కటే... ఆ ఒక్కటే ఆశాకిరణం !

ఆ ఆశాకిరణమే సోంపేటకు దారి చూపుతోంది !

ఎక్కడిదా సోంపేట .. ?!

ఉత్తరాంధ్రలో ఓ చివర – వెనుకబడిన శ్రీకాకుళంజిల్లాలో ఓ మూల... అన్నివిధాలా వెనుకబడిన ఆ ప్రాంతం అనేక రుగ్మతల అనేక జాడ్యాల పరివేష్టితం ! అమాయక కూలినాలి జనం...ఆ జనంపై పెత్తందార్లు కొందరితో... బెంగాల్ బే ఒడ్డున ఓ మూలగా అభివృద్ధికి ఆమడదూరాన్నున్న ఆ వూళ్లో...

కొన్నివేల మైళ్ల దూరంలో వున్న కెనడా దేశపు సౌభ్రాతృత్వం సహకారంతో డాక్టర్ ఆర్. బెన్‌గెల్లిసన్ అధినేతృత్వంలో కొన్ని లక్షల మందికి నేత్రదానం చేసివున్న అంధుల పాలిట కల్పతరువు ఆరోగ్యవరం వెలసి వుంది !

అలాంటి అక్కడ తిష్టవేసుకున్న ఆధునిక వైద్య విజ్ఞానం తన కరుణకు దృష్టి ప్రసాదించబోతుందా... వండర్ ! రియల్లీ వండర్!! కిరణ్

ఆలోచనలు క్రమంగా నెగటివ్‌ఫోల్‌ నుండి పాజిటివ్ ఫోల్‌కు మారుతున్నయి !

కరుణ కళ్లకు ఆపరేషన్ చేయబడింది.

1911 వ సం.లో ఆ పల్లెల్లోని రోగార్తులకు వైద్య సౌకర్యాలను ప్రసాదించే 'ఆరోగ్య వరం'గా మొదలయి 1959 వ సం.లో కంటి ఆస్పత్రిగా రూపుదాల్చింది. అలా...నాటి నుండి నేటికి— అత్యంత ఆధునిక శస్త్రచికిత్సా పరికరాలతో అతి సంక్లిష్టమైన కంటి ఆపరేషన్లను సైతం సమర్థవంతంగా నిర్వహించగలిగే స్థాయి కెదిగి... అనేక దేశాల... మతాల స్వచ్ఛంద సంస్థల నుండి విరాళాలనందుకుంటూ పురోగమిస్తోంది

అంతేకాదు... తాము పుట్టి పెరిగిన ఈ విశ్వమెటువంటిదో చూసుకోలేని లక్షలాది దురదృష్టవంతులయిన నిరుపేద అంధులకు దృష్టిని ప్రసాదించేందుకు . 'ఆపరేషన్ ఐ సైట్ యూనివర్సల్' ప్రణాళిక సిద్ధం చేయబడింది. ఆ ప్రణాళిక తన మహత్తర లక్ష్యసాధన దిశగా.. ఆ ప్రాంతానికి [సోంపేట] సుదూర పరిధిలో గల అనేక మారుమూల పల్లెల్లోనూ, గిరిజన గ్రామాల్లోనూ ఐ కేంపు నిర్వహిస్తోంది ! కొన్నివేల .. లక్షల చీకటి నయనాల్లో వెలుగును నింపుతూ ఇంకా !

డా. జాన్‌కోప్లెయి [అప్పటి ప్రధాన వైద్యులు] చెప్తోన్న అనేక విషయాల్ని మైమరచి వింటోన్న కిరణ్ కదంతా స్వప్నంలో జరిగినట్టనిపిస్తోంది ! ఏ గడ్డపై పుట్టి తాత్కాలిక పరిస్థితులకు విసిగి తన జ్ఞానసంపదను ఏ పశ్చిమ దేశాల్లో వెదజల్లేందుకు సిద్ధమయ్యాడో ఆ పశ్చిమ దేశాల వారే అనేక సంవత్సరాల క్రితమే.. ఆ గడ్డకు వచ్చి కనీస అవసరాలు కూడ తీరని... తీర్చలేని ప్రదేశాల్లో హేమ్‌లెట్ లాంటి ఈ ప్రాంతంలో కాలు మోపారు ! వారి ఏకైక లక్ష్యం ...? మానవ సేవ !

మరి తనో ...

నిరంతరం—అంతర్బహిర్సంఘర్షణల్లో . . అజ్ఞానం పేదరికపు సమ్మెట పోటుల్తో చితికిన జనంనుండి వాటి కతీతమైన తావు కోసమై వెతుక్కుంటూ పారిపోతున్నాడు !

కోట్లాది మనో వికలుర బారినుండి దూరంగా తప్పించుకుపోతున్నాడు. ఆ దేశాలే తన లక్ష్యమా... ?!

*  *  *

అతి క్లిష్టమైన ఆ కంటి ఆపరేషన్ నిర్వహించబడిన తర్వాత రెండు వారాల నిశీధి నుండి బయటపడబోతోంది కరుణ !

కిరణ్ ...నీవే కనబడాలి ముందుగా !

కట్లు నెమ్మదిగా విడిపోయాక కళ్లు తెరిచి చూడబోయింది కరుణ. కళ్ల ముందర తెల్లగా ..మరింత తెల్లగా ఆ ఆకారం కళ్లను నెమ్మదిగా స్పృశిస్తూ.. !

కరుణా నీ దృష్టి కారకులు వీరే — వెనుక నుండి చెప్పిన కిరణ్ ముందుకు వచ్చాడు. అప్రయత్నంగా నమస్కరించింది కరుణ. అశ్రుపూరితాలయిన ఆ కళ్లనుండి చిందిన రెండు జలముత్యాలు డా. కోప్లెయి పాదకుసుమాలుగా పల్లవించాయి !

నెమ్మదిగా అన్నారాయన 'గాడ్ బ్లెస్ యూ !'

ఆ మరుక్షణం—ఆ రెటీనా నెమ్మదిగా కిరణ్ ప్రతి ఫలించాడు !

కరుణ తన రూపాన్ని కిరణ్ కళ్లలోంచి చూసుకొంది !

ఆ ఆనందానుభూతినీ...ఉద్వేగాన్నీ విడమర్చడానికి భాషన్నది లేదు !!

*  *  *

హాస్పిటల్ వెనుకనున్న గార్డెన్‌లో —

ఆహ్లాదకరమైన వాతావరణం... ! ప్రశాంతత పవిత్రత నెలకొన్న ఆ ప్రదేశం కనుల కింపుగా...గుండెనిండుగా వుంది.

నయాగరా — నయగారం

లిబర్టీ — ఠీవి

మొనాలిసా — సౌందర్యం

డిస్నీలాండ్ — కృతిమ స్వప్నం !

హు! కరుణా నీవెంత అదృష్టవంతురాలివి. కాదు కాదు నేనే. ఏవేవో అనుకున్నాను. ఆ 'కేయాస్'లో ఏవేవో ఊహించుకున్నాను. కానీ ఆ 'అనుకున్నదీ'...'ఊహించుకున్నదీ' గెరసొప్పలోనూ వుంది !

కోణార్క...అజంతా శిల్పాల్లోనూ వుంది!


# ఆంధ్రపత్రిక

## చందా వివరాలు

| | ఏజంటు ద్వారా | పోస్టు ద్వారా |
|---|---|---|
| 1 మాసం | 15–40 | 17–30 |
| 3 మాసములు | 46–20 | 51–90 |
| 6 మాసములు | 92–40 | 103–80 |
| 1 సంవత్సరం | 184–80 | 207–60 |

## తెల్ల మచ్చలకు చికిత్స



తీవ్రమైన ఒక పరిశోధన తరువాత తెల్ల మచ్చలను బాగు చేసేందుకు గాను మా మందు కనిపెట్టబడింది చికిత్సను గనుక పూర్తిగా పొందుతే మచ్చల రంగు మారి శరీరానికి మునుపటి రంగు తిరిగి వస్తుంది జబ్బు మొదళ్ళలో నుండి కూడా పూర్తిగా నయమౌతుంది మీరు నిరాశ చెందినట్లయితే తప్పకుండా ఈ చికిత్సను పొందండి మా చికిత్సను పూర్తిగా పొందినట్లయితే ప్రచారంకై ఒక ఫైల్ ఉచితంగా ఇవ్వబడుతుంది రోగుల వయస్సుతో సహా జబ్బు పూర్తి వివారాలను వ్రాయండి

## దాంపత్య జీవితాన్ని ఆనందించండి




బాల్యంలో చేసిన పొరపాట్లకు లేక మరి ఏ ఇతర కారణాలకు గాని లోనై సిగ్గుతో మీ బలహీనతను ప్రదర్శించలేక దాంపత్య జీవితంలో ఎటువంటి అనందభరితమైన సుఖాన్ని అనుభవించలేక పోతున్నారా అయితే రహస్యమైన మీ జబ్బు యొక్క పూర్తి వివరాలను వ్రాయండి దాంపత్య జీవితంలో గల నిజమైన సుఖాన్ని అనుభవించేందుకు సలహాలను పొందండి

## తెల్ల వెంట్రుకలు మరియు వెంట్రుకలు రాలిపోవుట

జుట్టుకు డై చెయ్యనవసరం లేదు మా ఆయుర్వేద చికిత్స (ఆయిల్) వల్ల తెల్ల వెంట్రుకలు మామూలు నలుపు రంగులోనికి మారి స్థిరంగా నిలుస్తాయి జుట్టు రాలిపోకుండా కాపాడి జుట్టు రాలిన ప్రదేశాన కొత్త జుట్టు వస్తుంది. ఇది మెదడుకు చల్లదనిస్తుంది ఒక కోర్సులో 3 పైల్స్ ధర రూ 35/- పోస్టేజి మరియు ప్యాకింగ్ అదనం

**SHYAM AYURVED BHAVAN (AP)**



ఇటీవల తెలుగు సాహితి (ఢిల్లీ) వారు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును అందుకోవడానికి వచ్చిన డా. రావూరి భరద్వాజని సన్మానించారు. కేంద్రమంత్రి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య తెలుగు సాహితి తరఫున శ్రీ రావూరి భరద్వాజకి మొమెంటోని అందజేస్తున్న దృశ్యం. డా. ఐ. పాండురంగారావునికూడా చిత్రంలో చూడవచ్చు.

## ఆ శా కి ర ణం

బృందావన కాశ్మీరాల్లోనూ ఒదిగివుంది! అంతేకాదు... చరిత్ర కెక్కిన శిధిలాల్లో... చివరికి శ్రమైక జీవుల్లోనూ వుంది. అందుకే.. అందుకే – ఆవేశంగా చెప్తోన్న కి ర ణ్ ను విచిత్రంగా చూసింది కరుణ. చిత్రంగా కను రెప్పల్ని కదిలించింది!

ఆ కదలిక అడిగిన ప్రశ్నకు కి ర ణ్ అధరాలు బదులు చెప్పాయి!! ★

## అం కి తం

లక్షలాది బ్రతుకుల్లో వెలుగు నింపిన డా. బెన్‌గెల్లిసన్ దంపతులు మరియు డా. కోప్లాయి దంపతులకూ, (అ, ఆ లకు ముందు 'వికలమ'యిన ఓ చేయి తనవలన ఈనాడు 'కలమై' తనగురించి వ్రాస్తోన్న దనే విషయం డా. గెల్లిసన్‌గారికి తెలియక పోవచ్చు) ఇంకా... నాలాంటి ఎందరో ఉన్న ''నా దేశం''లోని కొందరే వున్న ''కిరణ్''లకు.

– ర చ యి త

